జోనల్ ఏసీపీలు బదిలీ

కేపీహెచ్‌బీ కాలనీ/మియాపూర్, ఫిబ్రవరి 16 : కూకట్‌పల్లి జోనల్ టౌన్ ప్లానింగ్ ఏసీపీ శ్రీధర్‌గౌడ్ శుక్రవారం బదిలీ అయ్యారు. జీహెచ్ ఎంసీ సాధారణ బదిలీల్లో భాగంగా శ్రీధర్‌గౌడ్‌కు ముషీరాబాద్ సర్కిల్ ఏసీపీగా బాధ్యతలు అప్పగించారు. అదేవిధంగా ముషీరాబాద్ ఏసీపీగా పనిచేస్తున్న టీఎల్ రమేశ్‌కుమార్‌ను కూకట్‌పల్లి ఏసీపీగా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

శేరిలింగంపల్లి జోనల్ ఏసీపీ

శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని పట్టణ ప్రణాళికా విభాగం జోనల్ ఏసీపీ ఖుద్దూస్ శుక్రవారం చార్మినార్ సర్కిల్ ఇన్‌చార్జి ఏసీపీగా బదిలీ అయ్యారు. ఖుద్దూస్ స్థానంలో అంబర్‌పేట్ సర్కిల్ ఏసీపీగా పనిచేస్తున్న వీరాస్వామిని జోనల్ ఏసీపీగా నియమిస్తూ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. నూతన ఏసీపీ వీరాస్వామి బాధ్యతలను స్వీకరించారు.

రేపు రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్

కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 16 : భగత్‌సింగ్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో కేపీహెచ్‌బీ కాలనీ 3వ ఫేజ్ బాల్‌బ్యాడ్మింటన్ గ్రౌండ్‌లో రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ ఛైర్మన్ జె.నారాయణ రావు, ప్రధాన కార్యదర్శి ఎం.రామకృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 18 ఉదయం 7 నుంచి సాయంత్రం 8గంటల వరకు పోటీలు నిర్వహిస్తామని, తెలంగాణలోని వివిధ జిల్లాలకు చెందిన 12 బ్యాడ్మింటన్ జట్లు పాల్గొంటున్నట్లు తెలిపారు.

ఏసీపీకి శుభాకాంక్షలు

కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 16 : కూకట్‌పల్లి ఏసీపీగా శ్రీనివాస్‌రావు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ప్రశాంతినగర్ శక్తిపురం పౌరాణిక వేత్తలు శీరం జగ్గారావు, మధుసూదన్‌రెడ్డి, మహాదేవయ్య, శ్రీనివాస్, బుచ్చిరెడ్డి, ఆంజనేయులు, సంతోష్ రెడ్డి, మల్లారెడ్డితోపాటు దళిత ఐక్యవేదిక సీనియర్ నాయకుడు కర్క పెంటయ్య, కర్క నాగరాజు ఏసీపీకి పుష్పగుచ్ఛాలందించి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT : KARIMNAGAR.
ARB NO. 383 OF 2022

Between:
M/s.Margadarsi Chit Fund Private Limited., Ramagundam ....Disputant
AND
N. Srikanth & Others ...Opponents

NOTICE

To
O-5 VADLAKONDA RAMESH, S/o.Kanakaiah, H.No. MIG-II-94, 9th Phase, KPHB Colony, Kukatpally, Hyderabad.
O-6 KOTHAKONDA RAMESH, S/o. Nampally, P.No. 828/A, Road No. 14, Vasanthnagar, KPHB Colony, Kukatpally, Hyderabad.

Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above Dispute is posted on **11.03.2024** for your appearance. On that day you have to appear in person at 10.30 am before The Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.

Sd/- **DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR.**

IN THE COURT OF THE III ADDL. JUNIOR CIVIL JUDGE, MEDCHAL AT: ATHVELLI
O.S.No. 556 of 2023

Between:
S.Ravi Kumar, S/o. S. Devaiah, Aged About 55 Years, Occ: Employee, R/o. H.No. 4-120, Chanda Nagar, Hyderabad, Cell: 9849831810. ... Plaintiff
AND
1. Gidla Raghu Rama Swamy, S/o. Late Gidla Venkanna And 3 others

To
1. Gidla Raghu Rama Swamy, S/o. Late Gidla Venkanna, Aged About 73 Years, Occ: Retd Employee, H.No. 16-1-27/Bc/1, Flat No. S1, Tirumala Apts, Jaya Nagar, Saidabad, Hyderabad-500059.
2. Yarapothina Srivardhan S/o. Yarapothina Srihari Aged About 36 Years, Occ: Business, R/o. 20 & 28/1, Flat No. 509, Lakshmi Sapphire Apt, Huda Colony, Mayuri Nagar, Miyapur, Hyderabad-500049.
... Defendant No.1 & 2

Take notice that the above plaintiff has filed a the above O.S. seeking declaration of title and also filed I.As. for interim Injunction against Defendants, it is stands posted on Dt. 15-03-2024 for your appearance and calling any objection. That the defendants No.1 & 2, hereby summoned for filing of objections, may appear before the above Hon'ble court in person or through an advocate duly instructed on your behalf, on 15-03-2024 at 10.30 a.m. otherwise the matter will be decided in your absence and basing on merits.

(By order of the Hon'ble Court, Athvelli, Medchal,)
Sd/- **R. SATYANARAYANA SWAMY**
B.A., L.L.M., M.C.S.A.
ADVOCATE
Plot NO. 391, Ramisetty Residency, PRAGATHINAGAR, OPP: JNTU, KUKATPALLY, HYDERABAD-90.
Cell: 9010264564, 8885728728
Email: ramisettysg@yahoo.com

IN THE COURT OF THE III ADDL. JUNIOR CIVIL JUDGE, MEDCHAL AT: ATHVELLI
I.A. No. 431/23 AND I.A. No.432/23 IN O.S.No. 556 of 2023

Between:
S.Ravi Kumar, S/o. S. Devaiah, Aged About 55 Years, Occ: Employee, R/o. H.No. 4-120, Chanda Nagar, Hyderabad, Cell: 9849831810. ... Petitioner/Plaintiff
AND
1. Gidla Raghu Rama Swamy, S/o. Late Gidla Venkanna And 3 others

To
1. Gidla Raghu Rama Swamy, S/o. Late Gidla Venkanna, Aged About 73 Years, Occ: Retd Employee, H.No. 16-1-27/Bc/1, Flat No.S1, Tirumala Apts, Jaya Nagar, Saidabad, Hyderabad-500059.
2. Yarapothina Srivardhan S/o. Yarapothina Srihari Aged About 36 Years, Occ: Business, R/o. 20 & 28/1, Flat No. 509, Lakshmi Sapphire Apt, Huda Colony, Mayuri Nagar, Miyapur, Hyderabad-500049.
... Respondents No.1 & 2 /Defendant

NOTICE

Take notice that the above plaintiff has filed a the above O.S. seeking declaration of title and also filed I.As. for interim Injunction against Respondents, it is stands posted on Dt. 15-03-2024 for Your appearance and calling any objection. That the Respondents No.1 & 2, hereby summoned for filing of objections, may appear before the above Hon'ble court in person or through an advocate duly instructed on your behalf, on 15-03-2024 at 10.30 a.m. otherwise the matter will be decided in your absence and basing on merits.

(By order of the Hon'ble Court, Athvelli, Medchal,)
Sd/- **R. SATYANARAYANA SWAMY**
B.A., L.L.M., M.C.S.A.
ADVOCATE
Plot No. 391, Ramisetty Residency, Pragathinagar, Opp: JNTU, Kukatpally, Hyderabad-90.
Cell: 9010264564, 8885728728
Email: ramisettysg@yahoo.com

గ్రామీణ భారత్ బంద్ ప్రశాంతం

- పారిశ్రామిక వాడల్లో కార్మిక సంఘాల ర్యాలీలు
- కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై కన్నెర్ర

శేరిలింగంపల్లి మండలంలో ర్యాలీలో పాల్గొన్న కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు

జీడిమెట్లలో బైక్ ర్యాలీలో పాల్గొన్న కార్మిక నాయకులు

జీడిమెట్ల, ఫిబ్రవరి 16 : కార్మిక సంఘాల పిలుపుమేరకు శుక్రవారం నిర్వహించిన దేశ వ్యాప్త కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్‌బంద్ జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతంలో ప్రశాంతంగా జరిగింది. కార్మిక నాయకుడు చింతల నాగరాజు ఆధ్వర్యంలో ఐడీపీఎల్ చౌరస్తా నుంచి జీడిమెట్ల డిపో అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించిన బైక్ ర్యాలీలో ఐఎన్‌టీయూసీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అదే విధంగా సీఐటీయూ, ఏఐటీయూపీ ఆధ్వర్యంలో జీడిమెట్ల పారిశ్రామికవాడలో, షాపూర్‌నగర్‌లో కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించారు. సమ్మెలో ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య, నాయకులు నాగరాజు, యాదగిరి, బాలరాజు, మురళీ, భాస్కర్,రమేశ్, నారాయణరెడ్డి, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎ.అశోక్, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ యూసుఫ్, జిల్లా అధ్యక్షుడు కె.స్వామి, లక్ష్మణ్, హరినాథరావు, తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్ పారిశ్రామికవాడలో కార్మికులనుద్దేశించి మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి రాజశేఖర్

గాంధీనగర్ ర్యాలీలో పాల్గొన్న ఐఎన్‌టీయూసీ నాయకులు, కార్మికులు

బాచుపల్లిలో...

ఆల్ ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో బాచుపల్లి పారిశ్రామికవాడలోని బొల్లారం చౌరస్తాలో కార్మికులు నిరసన ప్రదర్శన, రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, సీఐటీయూ, ఏఐసీటీయూ నాయకులు కె.యేసురత్నం, కోటేశ్వర్‌రావు, చంద్రశేఖర్, రాంబాబు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి : సీఐటీయూ

కేపీహెచ్‌బీ కాలనీ : కేంద్ర ప్రభుత్వ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని సీఐటీయూ కూకట్‌పల్లి మండల కార్యదర్శి కృష్ణనాయక్ అన్నాడు. శుక్రవారం భారత్‌బంద్‌లో భాగంగా కూకట్‌పల్లి జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గత పదేండ్లుగా రైతులు, కార్మికుల సమస్యలను పరిష్కరించలేదని.. అచ్చే దిన్ కాదని–మోదీ సచ్చేదిన్‌గా మారిందని ఎద్దేవా చేశారు. దేశ సంపదను బడా పెట్టుబడుదారులకు దారదత్తం చేస్తుందని సింగరేణి గనులను వేలం వేయడానికి యత్నిస్తుందన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు శంకర్, రాజు, రామేశ్వర్ రావు, రాములు, నర్సింహ, లాజర్, యాకయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

రైతు ఉద్యమ స్ఫూర్తితో పోరాడాలి

జగద్గిరిగుట్ట : కేంద్ర ప్రభుత్వ విధానాలపై రైతులు ఉద్యమించిన రీతిలోనే కార్మికులు పోరాడాలని ఐఎన్‌టీయూసీ నాయకులు పిలుపునిచ్చారు. దేశవ్యాప్త కార్మిక సమ్మెలో భాగంగా శుక్రవారం జగద్గిరిగుట్ట నుంచి రంగారెడ్డినగర్, గాంధీనగర్ పారిశ్రామిక వాడ మీదుగా ఐడీపీఎల్ చౌరస్తావరకు కార్మికులతో కలసి ఐఎన్‌టీయూసీ నాయకులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక, ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న బీజేపీకి రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. ర్యాలీలో ఐలయ్య, నాగరాజు,మురళి, భాస్కర్, సంఘం నేతలు పాల్గొన్నారు.

చందానగర్‌లో భారీ ర్యాలీ

కొండాపూర్ : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ కార్పొరేట్, మతతత్వ విధానాలను వ్యతిరేకిస్తూ దేశ వ్యాప్త గ్రామీణ భారత్ బంద్‌కు మద్దతుగా శుక్రవారం శేరిలింగంపల్లి మండలంలో సీఐటీయూ, ఏఐటీయూసీ, ఏఐయూటీయూసీ, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో కార్మికులు బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కార్మికుల కనీస వేతనాలు అమలు చేసి, కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ బిల్లులను వెంటనే రద్దు చేయాలని, రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలంటూ నినాదాలు చేశారు. ర్యాలీలో నాయకులు సీ శోభన్, మాణిక్యం, కృష్ణ, రామకృష్ణ, చందూయాదవ్, తుకారాం దానయ్య, నారాయణ, అంగన్వాడీ, మున్సిపల్, ఆటో, హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

బాలానగర్ పారిశ్రామికవాడలో..

బాలానగర్: ప్రజా వ్యతిరేక చట్టాలను తీసుకువస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని గద్దెదించుతామని సీఐటీయూ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి రాజశేఖర్ అన్నారు. శుక్రవారం దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా శుక్రవారం బాలానగర్ పారిశ్రామికవాడలో సీఐటీయూ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు విడనాడే వరకు ఉద్యమాలు చేస్తామన్నారు. ర్యాలీలో సీఐటీయూ నాయకుడు వెంకటనర్సయ్య, డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి చైతన్యరెడ్డి, శంకర్, కార్తిక్, రమణ, మల్లేశ్, యాదవరెడ్డి, బాషమ్మ, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లిలో ర్యాలీలో పాల్గొన్న సీఐటీయూ నాయకులు కృష్ణనాయక్, శంకర్, కార్మికులు

మహిళ లు స్వయం సమృద్ధి సాధించాలి

మహిళలకు సర్టిఫికెట్లను అందజేస్తున్న కార్పొరేటర్ శ్రీనివాస్‌రావు, నిర్వాహకురాలు మంజుల

కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 16 : మహిళలు స్వయం సమృద్ధి సాధించాలని కేపీహెచ్‌బీ కాలనీ కార్పొరేటర్ మందడి శ్రీనివాస్ రావు అన్నారు. శుక్రవారం కేపీహెచ్‌బీ కాలనీ 3వ ఫేజ్‌లోని మహిళా మండలి భవనంలో కార్డ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కుట్టుమిషన్ శిక్షణ తరగతులు పూర్తి చేసుకున్న మహిళలకు కార్పొరేటర్ సర్టిఫికెట్లను అందజేసి మాట్లాడారు. మహిళలకు అన్ని రంగాల్లో రాణించే సత్తా ఉంటుందన్నారు. కార్డ్ స్వచ్ఛంద సంస్థ, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కుట్టుశిక్షణ తరగతులను నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కార్డ్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకురాలు మంజుల, బీఆర్ఎస్ మహిళా నేతలు పాల్గొన్నారు.

డ్రైనేజీ నిర్మాణ పనుల పరిశీలన

ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధి వెంకటపాపయ్యనగర్ రోడ్ నంబర్–1లో నూతనంగా నిర్మిస్తున్న యూజీడీ నిర్మాణ పనులను కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ శుక్రవారం పరిశీలించారు. డ్రైనేజీ నిర్మాణ పనులను నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు రాందాస్, జనార్దన్, జీవన్, ఇజ్రాయిల్, నర్సింహులు, రాము, జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

– మియాపూర్ , ఫిబ్రవరి 16

ఆర్‌వీ ట్రావెల్స్‌లో ఉచిత ప్రయాణం అభినందనీయం

కూకట్‌పల్లిలో లక్కీడ్రాలో ఎంపికైన యాత్రికులకు ఉచిత ప్రయాణ టికెట్లను అందజేస్తున్న సినీనటుడు తనికెళ్ల భరణి, రమణ తదితరులు

కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 16 : ఆధ్యాత్మిక, విహార యాత్రలకు వెళ్లే వారికి ఆర్‌వీ ట్రావెల్స్‌లో ప్రయాణం సురక్షితంగా ఉంటుందని సినీనటుడు తనికెళ్ల భరణి అన్నారు. శుక్రవారం కూకట్‌పల్లిలో ఆర్‌వీ టూర్స్ అండ్ ట్రావెల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ట్రావెల్ ఎక్స్‌పో–2024 లక్కీడిప్ విజేతలను సినీ నటుడు తనికెళ్ల భరణి లక్కీడ్రా ద్వారా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా తనికెళ్ల భరణి మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లుగా నమ్మకంగా సేవలందిస్తూ యాత్రికుల మన్ననలను పొందిన సంస్థ ఆర్‌వీ టూర్స్ అండ్ ట్రావెల్స్ అని.. కుటుంబసభ్యుల మాదిరిగా యాత్రికులను ఆధ్యాత్మిక, విహార, విదేశీ యాత్రలకు తీసుకెళ్లి సురక్షితంగా ఇంటివద్దకు చేర్చుతారన్నారు. తెలుగు రాష్ట్రాల్లో నిర్వహించిన ట్రావెల్స్ ఎక్స్‌పోలో పేరు నమోదు చేసుకున్న వారిలో పది మందికి తిరుపతి, దుబాయ్, చార్‌ధామ్, సిమ్లా, మనాలి, కాశ్మీర్ ట్రిప్పులను ఉచితంగా అందించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సంస్థ నిర్వాహకుడు ఆర్‌వీ రమణ, యాత్రికులు పాల్గొన్నారు.

ప్రసన్నవేంకటేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవాలు

ప్రత్యేక అలంకరణలో ప్రసన్నవేంకటేశ్వరస్వామి

కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 16 : కూకట్‌పల్లి ప్రశాంతినగర్‌లోని శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్నవేంకటేశ్వర స్వామి ఆలయ 19వ వార్షికోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. శుక్రవారం ఉదయం విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచనం, రక్షాబంధనం, రుత్విక్‌వరున, మృత్యుంగ్రహనం, అంకురార్పణ పూజలు నిర్వహించారు. ఈనెల 21 వరకు వార్షికోత్సవాలు జరుగుతాయని కాలనీ ప్రజలంతా పాల్గొనాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

కనకదుర్గాదేవికి ప్రత్యేక పూజలు

బాలానగర్, ఫిబ్రవరి 16 : ఫతేనగర్ డివిజన్ జవహర్‌నగర్ కాలనీలోని కనకదుర్గాదేవి, శీతలాదేవి, కాళికాదేవి ఆలయంలో శుక్రవారం రథ సప్తమి సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి దోర్భల కాశీనాథ్‌శర్మ కుంకుమార్చనలు, పసుపు బొట్టు తదితర పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

కనులపండువగా వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

హైదర్‌నగర్ డివిజన్ నిజాంపేట రోడ్డులోని సెవెన్ హిల్స్ పద్మావతీ సమేత వేంకటేశ్వరస్వామి ఆలయ 19వ వార్షికోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. శుక్రవారం బాలభోగ నివేదన, సూర్యప్రభ వాహనసేవ, స్వర్ణ పుష్పార్చన, మహాపూర్ణాహుతి వసంతోత్సవం, శ్రీ చక్ర పెరుమాళ్ స్నానాది కార్యక్రమాలను వేద మంత్రాల నడుమ నిర్వహించారు. కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్‌రావు దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

– మియాపూర్ , ఫిబ్రవరి 16

మహిళ ఆత్మహత్యకు కారణమైన ఐదుగురు రిమాండ్

జీడిమెట్ల, ఫిబ్రవరి 16 : మహిళ ఆత్మహత్యకు కారణమైన ఐదుగురిని జీడిమెట్ల పోలీసులు రిమాండ్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... గాజులరామారం హెచ్ఏఎల్ కాలనీలో ఇటీవల తీగల సంధ్యారాణి తన ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మహిళ మృతికి కారణమైన ఆమె భర్త సంతోష్‌బాబు, ఆడపడుచు కవిత, అత్త పుష్పమ్మ, మామ మధుసూదన్, బావ సతీశ్‌బాబును అరెస్టు చేసి శుక్రవారం రిమాండ్‌కు తరలించారు.

అక్రమంగా నీటిని తరలిస్తే కఠిన చర్యలు

- జోనల్ కమిషనర్ అభిలాష
- అపరిశుభ్ర నీటిని తరలిస్తున్న ట్యాంకర్ల సీజ్

కామునిచెరువు పరిసరాలను పరిశీలిస్తున్న జోనల్ కమిషనర్ అభిలాష, ఉప కమిషనర్ రమేశ్

అల్లాపూర్, ఫిబ్రవరి 16 : నిబంధనలకు విరుద్ధంగా నీటిదందాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అభిలాషఅభినవ్ హెచ్చరించారు. శుక్రవారం అల్లాపూర్ డివిజన్ కామునిచెరువు పరిసర ప్రాంతాల్లో జోనల్ కమిషన్ వివిధ శాఖల అధికారులతో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఎలాంటి అనుమతులు లేకుండా చెరువులో బోర్లు వేసి మోటర్లతో నీటిని తరలిస్తున్న ట్యాంకర్లను ఆపి తనిఖీ చేశారు. ట్యాంకర్ నిండా పాకురు చూసిన జోనల్ కమిషనర్ నిర్వాహకుల తీరుపట్ల అగ్రహం వ్యక్తం చేశారు. ఈ నీటిని మాదాపూర్, కూకట్‌పల్లిలో హోటల్స్, షాపింగ్ మాల్స్, హాస్టల్స్, ఫంక్షన్ హాళ్లకు సరఫరా చేస్తూ రోజుకు రూ. లక్షల్లో అక్రమంగా సంపాదిస్తున్నారు. అపరిశుభ్రమైన నీటిని సరఫరా చేస్తున్న నిర్వాహకులపై ఓల్టాయాక్ట్‌తో పాటు వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేయాలని అల్లాపూర్ పోలీసులను జోనల్ కమిషనర్ ఆదేశించారు. ఈ మేరకు నిర్వాహకులపై కేసు నమోదు చేసిన ఇన్‌స్పెక్టర్ శ్రీపతి ఆంజనేయులు ఆయా ట్యాంకర్లను సీజ్ చేశారు.

జోనల్ కమిషనర్ వెంట మూసాపేట్ సర్కిల్–23 ఉపకమిషనర్ రమేశ్, ఏఎంహెచ్‌వో సాల్‌మాన్, ఈఈ సత్యనారాయణ, డీఈ ఆనందర్, ఏఈ రంజిత్ ఉన్నారు.

ముంపు సమస్య తలెత్తకుండా చర్యలు : జడ్సీ

కేపీహెచ్‌బీ కాలనీ : వర్షాకాలంలో ముంపు సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అభిలాష తెలిపారు. శుక్రవారం మూసాపేట సర్కిల్ పరిధిలోని కామునిచెరువు, సబ్దర్‌నగర్, రాజీవ్‌నగర్‌లోని వర్షపునీటి కాల్వలు, సున్నం చెరువు, ముళ్లకత్వ చెరువు నాలాలు, అంబేద్కర్‌నగర్‌కాలనీ, రాజీవ్‌గృహకల్ప కాలనీలను ఆమె అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జడ్సీ మాట్లాడుతూ.. వర్షపునీటి కాల్వల బాటిల్‌నెక్ ప్రాంతాలను గుర్తించి వాటిని తొలగించే పనులను చేపట్టాలని సిబ్బందికి సూచించారు. మ్యాన్‌హోల్, క్యాచ్‌పిట్‌ల వద్ద ప్రమాదాలు జరుగకుండా చూడాలని.. వాటిపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఈ చిన్నారెడ్డి, డీసీ రమేశ్, అధికారులు ఉన్నారు.

'రిషి'లో ప్లేస్‌మెంట్ డ్రైవ్

హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని రిషి మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో టాస్క్, అన్ స్కూల్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహించారు. 300 మంది విద్యార్థినులు పాల్గొన్నారు. వివిధ సంస్థలకు చెందిన ప్రతినిధులు అభ్యర్థినులకు మౌఖిక పరీక్ష నిర్వహించి ఉద్యోగాలకు ఎంపిక చేశారు. కాగా అనీల్, విశాల్, ప్రణయ్ డ్రైవ్ నిర్వహించారు. ఎంపికైన విద్యార్థినులను రిషి కళాశాల కరస్పాండెంట్ రాజశ్రీ, లక్ష్మీతులసి అభినందించారు.

– మియాపూర్, ఫిబ్రవరి 16

విద్యార్థుల్లో మేధోశక్తి పెంపునకు వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదం

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 16 : విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదపడుతాయని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ అన్నారు. శుక్రవారం డివిజన్‌లోని బాపునగర్ సెయింట్ జేవియర్ పాఠశాలలో ఏర్పాటుచేసిన వైజ్ఞానిక ప్రదర్శనను ఆయన ప్రారంభించి మాట్లాడారు. చిన్నారుల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యలక్ష్మి, రాజు, యాదయ్య, గోపాల్‌యాదవ్, లక్ష్మణ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

భార్య ఆత్మహత్యకు కారణమైన భర్త అరెస్ట్

దుండిగల్, ఫిబ్రవరి 16: కట్నం కోసం భార్యను వేధించి ఆమె ఆత్మహత్యకు కారణమైన భర్తను శుక్రవారం సూరారం పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. సూరారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నగరంలోని కవాడిగూడ మల్లికార్జున కాలనీకి చెందిన మహేశ్వరం శంకర్ తన కుమార్తె అమరావతి అలియాస్ జీవిక(30)ను కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారంలోని ఓక్షిత్ ఎన్‌క్లేవ్స్‌లో నివాసముంటున్న బట్ట శ్రీశైలం కుమారుడు అభిలాష్‌తో 2019 నవంబర్ 22న పెండ్లి జరిపించాడు. కట్నంగా 55 తులాల బంగారం, 2 కిలోల వెండి ఆభరణాలు, రూ.10లక్షల నగదు, హయత్‌నగర్‌లో రూ. 3 కోట్ల విలువైన 500 గజాల ఇంటి స్థలాన్ని అందజేశారు. అదేవిధంగా పెండ్లి కొడుకుకు మరో 5 తులాల బంగారం అప్పగించారు. మొదట్లో అభిలాష్, అమరావతి కాపురం సజావుగా సాగింది. వారికి ఏడాదిన్నర వయసున్న కొడుకు నిర్వాన్ ఉన్నాడు. అయితే ఇటీవల అభిలాష్ గాజులరామారంలోని ఓక్షిత్ ఎన్‌క్లేవ్‌లో నూతన భవనం నిర్మించాడు.

ఈ నేపథ్యంలో ఆర్థిక ఇబ్బందులు తలెత్తడంతో హయత్‌నగర్‌లోని ఇంటి స్థలాన్ని అమ్మి డబ్బులు తీసుకురమ్మని అమరావతిని వేధించసాగారు. ఇందుకు అతడి తల్లిదండ్రులు కూడా వంతపాడటంతోపాటు ఇటీవల వేధింపులు ఎక్కువ కావడంతో తాళలేని అమరావతి ఈనెల 13న సాయంత్రం తన గదిలోని ఫ్యాన్‌కు ఉరేసుకుని బలవన్మరణం చెందింది. తన చావుకు భర్త, అత్తమామలే కారణమని సూసైడ్ నోట్ రాసింది. దానిని తన భర్తకు వాట